సీనియర్ జర్నలిస్టు కోల జనార్ధన్ సారధ్యంలో ...
TEL TEL/2014/58777
MUNNURUKAPU GLOBAL NETWORK
మున్నూరుకాపు న్యూస్
శుక్రవారం, 30 అక్టోబర్ 2026



మున్నూరు కాపు భవనానికి..

మరో ఐదు కోట్లు కేటాయిస్తాం

ఐదు కోట్ల ప్రోసిడింగ్ కాపీ అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్











ఆయా కులాల్లో సంపన్నులుగా ఎదిగిన వారు కుల భవనాల నిర్మాణానికి, పేదల విద్యా, ఉద్యోగ అభి వృద్ధికి తోడ్పడాలని బీసీ సంక్షేమ శాఖ మరియు రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మాత్యులు పొన్న ప్రభాకర్ అన్నా రు, గురువారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే ఎంపీ కాలనీక్లబ్‌లో జరిగిన మున్నూరుకాపు ఆత్మ గౌరవ భవనానికి ఐదు కోట్ల నిధులు కేటాయించి ప్రాసీడింగ్ అందజేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు

హైదరాబాద్ (మున్నూరు కాపు న్యూస్):

ఆయా కులాల్లో సంపన్నులుగా ఎదిగిన వారు కుల భవనాల నిర్మాణానికి, పేదల విద్యా, ఉద్యోగ అభి వృద్ధికి తోడ్పడాలని బీసీ సంక్షేమ శాఖ మరియు రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మాత్యులు పొన్న ప్రభాకర్ అన్నా రు, గురువారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే ఎంపీ కాలనీక్లబ్‌లో జరిగిన మున్నూరుకాపు ఆత్మ గౌరవ భవనానికి ఐదు కోట్ల నిధులు కేటాయించి ప్రాసీడింగ్ అందజేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొందరగా భవన నిర్మాణ పనులు చేపట్టాలని త్వరలోనే మరో ఐదు కోట్ల నిధులు కేటాయిస్తామన్నారు, కార్యక్రమంలో వేముల వాడ శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ ఆదీ శ్రీనివాస్ మాట్లాడుతూ కుల పెద్దలు కలిసికట్టుగా భవన నిర్మా ణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం కేటాయించిన నిదుల తో పాటు కులస్తులు కూడా విరాళాలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు, మాజీ మంత్రివర్యులు దానం నాగేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి 20 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తిచేశామని నిధులు మంజూరయ్యాలా చేయాలని విజ్ఞప్తి చేశారు, బిసి కమిషన్ చైర్ పర్సన్ బాలలక్ష్మి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ఎంఎల్సి దండే విట్టల్, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమవారం సత్యనారాయణ, డాక్టర్ పుంజాల వినయ్,రాష్ట్ర అధ్యక్షులు పుట్ట పురుషోత్తం రావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గాలి అనిల్ కుమార్, రౌతు కనకయ్య, మంగళారపు లక్ష్మణ్, సత్తు మల్లేశం, మున్నూరు కాపు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట శ్రీనివాస్ పటేల్ (మంచిర్యాల) గ్లోబల్ మున్నూరుకాపు అడ్వైజర్ సంఘాని రజనీకాంత్, బుక్క వేణుగోపాల్,,జె ఎన్ వెంకట్, మిద్దెల జితేందర్, మణికొండ వెంకటేశ్వరరావు, తెల్ల మురళి పటేల్, సిరిగిరి విక్రమ్ పటేల్, ఆకుల సదానంద్ పటేల్, పలు గుల శ్రీనివాస్ పటేల్,ఎడ్ల రవి, బండి పద్మ, ఈసంపల్లి వెంకన్న, కె ఎస్ ఆనంద్‌రావు, ఆయా సంఘాల ప్రతి నిధులు పలువురు మున్నూరు కాపు పెద్దలు అధికారులు పాల్గొన్నారు.